నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

కరీంనగర్

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023 | KARIMNAGAR | 3



గన్నేరువరం: రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

## కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు ఆగమే..

- ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలను పీక్కు తింటున్నరు
- అన్నివర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం
- మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- గుండ్లపల్లి నుంచి గన్నేరువరం వరకు భారీ బైక్ ర్యాలీ

.. 6లో



# బీఆర్ఎస్‌దే హవా

## గెలుపు ధీమాలో శ్రేణులు





కరీంనగర్: టవర్‌సర్కిల్ రోడ్‌షోకు భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

## తెలంగాణ రక్షకుడు కేసీఆర్

- అభివృద్ధిని చూసి ఓటేయండి
- కరీంనగర్‌ను గొప్ప నగరంగా మార్చుతా
- ప్రపంచంలోనే గొప్ప ప్రాజెక్టు మానేరు రివర్ ఫ్రంట్
- నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా మీ రుణం తీర్చలేను
- ముస్లిం ఓట్లను చీల్చేందుకే కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టిన్రు
- బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒక్కటే..
- బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తాం
- అవినీతి బండి సంజయ్ కావాలా.. నీతిపరుడైన గంగుల కావాలా?
- ఆలోచించి నిర్ణయం తీసుకోండి
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ విజ్ఞప్తి
- నగరంలో భారీ ర్యాలీ

.. 16లో

- నెల రోజులుగా హోరెత్తిన ప్రచారం • సీట్లు ఖరారు నుంచే రంగంలోకి గులాబీ అభ్యర్థులు • మూడు నెలల నుంచి ప్రజలతో మమేకం • చేసిన అభివృద్ధి.. చేయబోయే పనులను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన • అధినేత ప్రజా ఆశీర్వాద సభలతో ఫుల్ జోష్ • ప్రసంగాలతో ఆలోచన రేకెత్తించిన సీఎం కేసీఆర్ • 24గంటల కరెంట్, ధరణి, ఓటు హక్కు వినియోగంపై జోరుగా చర్చ • ముఖ్యమంత్రి హామీలపై సంపూర్ణ విశ్వాసం • మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత సభలు, రోడ్‌షోలతో ఉత్సాహం • సకల జనుల నుంచీ పెరిగిన మద్దతు • ముగిసిన ప్రచారం.. ఆఖరి రోజూ హోరాహోరు • వేలాది మందితో రోడ్‌షో.. ర్యాలీలు

..మధ్యపేజీలో

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్‌కు 48 గంటల ముందే నిలిపేయాల్సి ఉండగా, మంగళవారం సాయంత్రం 5 గంటలకే బంద్ అయింది. నెల రోజుల నుంచి జోరుగా సాగిన ప్రచారం, ఆఖరి రోజూ హోరెత్తింది. రోడ్ షోలు, భారీ ర్యాలీలు, సభలతో ఎక్కడ చూసినా రాజకీయ వేడి కనిపించింది. అయితే, ఆది నుంచీ ప్రజల మధ్యే ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులు అప్పుడే గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టులో అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే రంగంలోకి దిగారు. నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతూ.. ప్రతి గడపనూ తడుతూ జనంతో మమేకమయ్యారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధిని.. తాము గెలిస్తే చేయబోయే పనులు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇటు ప్రగతి ప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించి జోష్ నింపారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు, నాడు కరెంట్, సాగునీరు లేక పడ్డ గోసలు, ఇప్పుడు మళ్లీ కరెంట్‌పై దొంగ మాటలు, ధరణి, రైతుబంధుపై కుట్రలు.. బీఆర్ఎస్ పాలనలో విజయాలు, 24గంటల కరెంట్, ధరణి, రైతుబంధుతో జరుగుతున్న మేలును కేసీఆర్ తన ప్రసంగాల్లో వివరిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రధానంగా ఆగమాగమై ఓటేస్తే జరిగే పరిణామాలు, ఆలోచించి వేస్తే కలిగే ప్రయోజనాలను వివరించగా, ప్రతి గ్రామంలోనూ జోరుగా చర్చిస్తున్నారు. అధినేత చెప్పిన విషయాలను అంగీకరిస్తూ.. సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తున్నారు. ఇటు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సభలు, రోడ్‌షో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు.

- కరీంనగర్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)

కమలాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



## ఒక్క అవకాశం ఇవ్వండి

- మీ కడుపులో తలపెట్టి అడుగుతున్నా
- సంపుకుంటరో.. సాదుకుంటరో మీ ఇష్టం
- బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి భావోద్వేగం
- కమలాపూర్‌లో రోడ్ షో

.. 16లో



చొప్పదండి: కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

## అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- మరోసారి అవకాశమిస్తే సిరిసిల్ల తరహాలో చొప్పదండిని తీర్చిదిద్దుతా
- పట్టణంలో పన్నులు తగ్గిస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం

.. 2లో